సాక్షి గుంటూరు

శనివారం । 7 । సెప్టెంబర్ । 2024



తడిచిన పుస్తకాలు

కొల్లూరు : విద్యార్థుల పుస్తకాలు సైతం వరద నీట మునిగి ముద్దయ్యాయి. ఇంటిలోని సామాగ్రితో పాటు పుస్తకాలను కూడా ఆరపెట్టుకుంటున్నారు.



బాధితులకు నాసి రకం భోజనం

కొల్లూరు : ముంపు ప్రజలకు ప్రభుత్వం తరఫున పంపిణీ చేస్తున్న భోజనం దుర్వాసన వస్తోంది. దీంతో భోజనం పొట్లాలను ఈపూరులంకలో ఓ చెత్త కుప్పలో పడేశారు.



అరకొరగా నిత్యావసరాల పంపిణీ

కొల్లూరు : దోనేపూడి దిగువనున్న పలు గ్రామాల్లో వరద పీడిత ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర సరకులు అరకొరగా అందుతున్నాయి.

న్యూస్‌రీల్

మండపాల వద్ద నిబంధనలు పాటించాలి



నగరంపాలెం: జిల్లాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే స్థానిక పోలీస్ అధికారులకు లేదా ఫోను నెంబర్లు 100, 86888 31568 లకు సమాచారం అందించాలని కోరారు. వినాయక నిమజ్జన వేళల్లో విధిగా నిబంధనలు పాటించాలని అన్నారు. జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.

వరద తాకిడికి దెబ్బతిన్న ముక్తేశ్వరుడి ఆలయం



రేపల్లె రూరల్: మండలంలోని మోర్తోటలో కృష్ణానది ఒడ్డున ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి ఆలయం వరదలతో తీవ్రంగా దెబ్బతింది. వరద తాకిడికి ఆలయ చుట్టూ ఉన్న గేట్లు కొట్టుకుపోవడంతో పాటు కొన్ని అక్కడే నేలకొరిగాయి. ఆలయం వెనుక వైపు నేల తీవ్రంగా కోతకు గురైంది. గతంలో కృష్ణా నదికి వరదలు ఇచ్చినా ఇంత నష్టం చేకూరలేదని, ఈ సంవత్సరం ఆలయం బాగా దెబ్బతిందని స్థానికులు, ఆలయ నిర్వాహకులు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

దుగ్గిరాలలో 28.8 మి.మీ. వర్షపాతం

కొరిటిపాడు (గుంటూరు): గుంటూరు జిల్లాలో గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు అత్యధికంగా దుగ్గిరాల మండలంలో 28.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా కాకుమాను మండలంలో 0.6 మి.మీ పడింది. సగటు 9.1 మి.మీగా నమోదైంది. మండలాలవారీగా చూస్తే తుళ్ళూరు 26.2, పెదకాకాని 25.6, ఫిరంగిపురం 22.8, చేబ్రోలు 19, ప్రత్తిపాడు 9.4, తాడికొండ 9.2, కొల్లిపర 6.4, తెనాలి 4.8, మంగళగిరి 3.4, పెదనందిపాడు 2.2, వట్టిచెరుకూరు 1.2, గుంటూరు పశ్చిమ 1.2, పొన్నూరు మండలంలో ఒక్క మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

9న జాబ్ మేళా

నరసరావుపేట ఈస్ట్: జిల్లా నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఎన్ఏసీ శిక్షణ కేంద్రం వద్ద జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్టు వివరించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో పలు కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొని తమ తమ సంస్థలకు అవసరమైన ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయని తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతలను బట్టి రూ.11వేలు నుంచి రూ.30వేల వరకు జీత భత్యాలు లభిస్తాయన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9160200652, 7702921219, 7993768894 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పులిచింతలలో పెరిగిన నీటి ఉధృతి



అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నుంచి మళ్లీ నీటి ఉధృతి స్వల్పంగా పెరిగింది. శుక్రవారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు ప్రాజెక్టు నుంచి నాలుగు గేట్లను మూడు మీటర్లు పైకెత్తి 1,11,568 క్యూసెక్కులు దిగువకు వదలుతున్నారు. ఎగువ నుంచి 70,178 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 72.72 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇది 173 అడుగులకు సమానం.

నీ బంటు నేనయ్యా..



‘ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్యా.. ఉండ్రాళ్ల మీదికి నీ దండు పంపు’ అని ఆర్తిగా పిలిస్తే పలికే దైవం, ‘ముదాకరాత్త మోదకం సదా విముక్తి సాధకం / కళాధరావతంసకం విలాసి లోక రక్షకమ్’ అని నిండుగా ప్రార్థిస్తే ఇట్టే అనుగ్రహించే పార్వతీనందనుడు, సర్వగణాలకు అధిపతుడు విఘ్నేశ్వర స్వామి. శనివారం వినాయక చవితి. పిల్లా–పెద్దా అందరూ ఆనందంగా జరుపుకొనే పర్వదినం. ఏకవింశతి పత్రాలు, ఛత్రం, పాలవెల్లి.. ఇలా గణపయ్యకు ఇష్టమైనవన్నీ ఒక్కొక్కటీ శ్రద్ధగా సేకరించుకుని భక్తిగా వ్రతం ఆచరించే అపూర్వ సందర్భం నేడు. ఆఖరున ‘పానకము వడపప్పు పనస మామిడి పండ్లు దానిమ్మ ఖర్జూర ద్రాక్ష పండ్లు తేనెతో మాగిన తియ్య మామిడి పండ్లు సేవించి మాకు బుద్ధినిచ్చు.. ’అని మంగళ హారతులిచ్చి స్వామిని కొలిచే వేళ నేడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వరసిద్ధి వినాయక వ్రతానికి కావల్సిన పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన భక్తులతో గుంటూరు నగరం పండుగ శోభను సంతరించుకుంది.



కదలని నీళ్లు.. రైతులకు కన్నీళ్లు



తాడికొండలో చెరువును తలపిస్తున్న పంట పొలాలు

- కొండవీడులో కాస్త తగ్గిన ప్రవాహ ఉధృతి
- వెళ్లే మార్గం లేక పొలాలను ముంచిన వరద
- నానుతున్న పంటలతో అన్నదాతలకు తీవ్ర నష్టం

తాడికొండ: కొండవీటి వాగుకు వరద తగ్గినా పంట పొలాలను నీరు మాత్రం వీడలేదు. దీంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలాలు శ్రమించి పండించిన పంటలు ప్రభుత్వ నిర్లక్ష్యంతో నష్టాన్ని మిగిల్చే పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. తాడికొండ– నీరుకొండ మధ్య కొండవీటి వాగులో వరద నీరు భారీగా చేరింది. సరైన పారుదల వ్యవస్థ లేని కారణంగానే ఈ పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ఇటు పాలకులు, అటు అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాగుకు అడ్డుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి దిగువకు వరద వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని వరదలు వచ్చిన ప్రతిసారి ఇక్కడి ప్రజలు విన్నవిస్తూనే ఉన్నారు. అటు అధికారులు, ఇటు కేంద్ర బృందాల దృష్టికి కూడా ఈ విషయం తీసుకెళ్లారు. వారి గోడు అరణ్య రోదనే అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద నీరు తగ్గినా తాడికొండ, తుళ్ళూరు, మేడికొండూరు, మంగళగిరి మండలాల్లో వేల ఎకరాలలో పంటలు నీటిలో ఉన్నాయి. దీనికి తోడు అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు భారీగా పారుతుండటంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి తాడికొండ – పొన్నెకల్లు మధ్య వరద నీరు చెరువుకు వెళ్లే దారి లేక పంట పొలాల్లోకి చేరింది. ఇటీవల కొత్తగా వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్ల నిర్వాహకులు కాల్వలకు అడ్డంగా తూములు వేసి పూడ్చడంతో వాటికి అడ్డుగా చెట్ల కొమ్మలు, వ్యర్థాలు చిక్కుకున్నాయి. వరదంతా పంట పొలాల్లోకి వెళుతుండటంపై అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎదుట ఉన్న డ్రైనేజీకి కూడా వరద పోటెత్తడంతో లోపలికి వెళ్లలేక ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది నానా ఇబ్బందులు పడ్డారు. వంతెన నిర్మించి తమ కష్టాలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



ఎద్దు వాగులో ఉధృతంగా వరద



తాడికొండలో నీట మునిగిన పత్తి సాగు



తాడికొండలో వెంచర్ల కోసం పైపులు వేసి కాల్వలు పూడ్చడంతో పంట పొలాల్లోకి వెళుతున్న వరద నీరు



కాల్వకు వరద ప్రవాహం పోటెత్తడంతో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గేటు ఎదుట నీళ్లు

ఎద్దు వాగులో తగ్గని ప్రవాహం

తాడేపల్లి రూరల్: పెనుమాక కృష్ణాయపాలెం మధ్య ఎద్దు వాగు శుక్రవారం కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద తగ్గకపోవడంతో అమరావతి కరకట్ట వెంబడి పంట పొలాల్లోకి నీరు చేరుతోంది. పెనుమాక నుంచి వెంకటపాలెంలోని సారపాక వాగులో ఇది కలిసి చివరికి కృష్ణా నదిలోకి చేరుతుంది. సారపాక వాగు వెంకటపాలెం పెనుమాకలోని కొంతభాగం, కృష్ణాయపాలెంలోని మరికొంత భాగం వర్షాలు పడిన సమయంలో నీటితో నిండుతుంది. చివరికి కృష్ణానదిలోకి ఈ నీళ్లు వెళతాయి. వరదలు వచ్చిన సమయంలో కృష్ణానది 21 అడుగుల మేర ప్రవహించడంతో అమరావతి కరకట్ట వెంబడి మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం వద్ద సారపాక వాగు లాకుల నుంచి వెంకటపాలెం వరకు వరద నీరు వచ్చింది. హడావిడిగా ఇరిగేషన్ శాఖ అధికారులు అక్కడి పైప్‌లైన్‌ను పూడ్చివేశారు. నీరు వెళ్లే మార్గం లేక పెనుమాక నుంచి వెంకటపాలెం వెళ్లాల్సిన ఎద్దు వాగు.. ఇప్పుడు ఉండవల్లి వైపు ప్రవహిస్తోంది. సారపాక వాగులోకి వచ్చే వరద సైతం ఎద్దు వాగులోకి చేరుతుండటంతో పెనుమాకలో కరకట్ట వెంబడి పంట పొలాలతోపాటు ఉండవల్లిలోని 15 నుంచి 20 ఎకరాల్లో నీరు ప్రవహిస్తోంది. సారపాక వాగులోకి గతంలో కృష్ణానది వరద వస్తే అక్కడి షట్టర్ ఆటోమెటిక్‌గా మూసుకుపోయేది. దీంతో వరద నీరు ఇటు వచ్చేది కాదు. వరద తగ్గగానే వాగు.. పంట పొలాల్లోంచి కృష్ణా నదిలోకి ప్రవహించేది. ఆ విధంగా మళ్లీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

తాను లేకున్నా.. ఐదుగురిలో సజీవం

- బాపట్ల జిల్లా యువకుడి అవయవ దానం
- చెన్నైలో బ్రెయిన్ డెడ్ అయిన కొమ్మినేనివారి పాలెం నివాసి
- స్వగ్రామానికి మృతదేహం తరలింపునకు ఏర్పాట్లు



చంద్రశేఖర్

జే. పంగులూరు: ఒక వ్యక్తి ఈ లోకంలో లేకున్నా.. అతని అవయవాలను మరో ఐదుగురుకి దానం చేసి వారికి జీవితాన్ని ప్రసాదించవచ్చు. అది ఆ వ్యక్తి కుటుంబ సభ్యుల సహకారం, మనోధైర్యంపై ఆధారపడి ఉంటుంది. అలాంటి మనోధైర్యాన్ని ప్రదర్శించింది చెన్నైలో మరణించిన వెల్లలచెరువు చంద్రశేఖర్ భార్య కుసుమాంజలి. భర్త ప్రమాదవశాత్తు మరణించినా, మనోధైర్యాన్ని గుండెల్లో నింపుకొంది. భర్త అవయవాలను దానం చేసి, మరో ఐదుగురికి జీవితాన్ని ప్రసాదించాలని భావించి ముందుకు వచ్చింది. మరో ఐదు కుటుంబాలలో తనవంతుగా వెలుగులు నింపి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ మానవీయ ఘటనకు సంబంధించిన వివరాలు... బల్లికురవ మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన వెల్లలచెరువు చంద్రశేఖర్ (35) చెన్నైలోని సిటీ బ్యాంకులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. గత నెల 29వ తేదీన పట్టణంలోని కోవెలకు వెళ్తున్న సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న దుర్ఘటన చోటుచేసుకుంది. ఇందులో చంద్రశేఖర్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని చెట్టినాడులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించారు. తలకు బలమైన గాయం కావడంతో ఐసీయూలో చేర్పించారు. అనంతరం కోమాలోకి వెళ్లిన చంద్రశేఖర్ కోలుకోలేదు. గురువారం ఆయన బ్రెయిన్ డెడ్ అయినట్లు హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు. అతడి అవయవాలను దానమిచ్చేందుకు కుటుంబ సభ్యులను సంప్రదించారు. చంద్రశేఖర్ భార్య కుసుమాంజలి తన భర్త ఇకలేరని తెలిసిన విషాద పరిస్థితుల్లో కూడా మనోధైర్యాన్ని కోల్పోలేదు. గుండెల్లో విషాదాన్ని తనలోనే నింపుకొని.. భర్త అవయవాలను అవసరమైన వారికి దానమిచ్చేందుకు ముందుకు వచ్చింది. దీంతో తగిన ఏర్పాట్లు చేసి చంద్రశేఖర్ అవయవాలను డాక్టర్లు సేకరించారు. అనంతరం ఆయన మృతదేహాన్ని చెన్నై నుంచి కొమ్మినేనివారి పాలెం తీసుకొచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయానికి గ్రామానికి మృతదేహం చేరుకుంటుందని చంద్రశేఖర్ బంధువులు తెలిపారు.

వరద ఖర్చులు తడిసి మోపెడు

- సమస్తం వరదార్పణం
- గృహోపకరణాలు నీటిపాలు
- వాహనాలు మునక
- వరద నీటిలోనే విద్యుత్తు మోటార్లు
- జల విధ్వంసంతో ఊహకందని నష్టం



లంక గ్రామాల్లో వరద నీటిలో మునిగిన ఆటోని మరో ఆటోకు కట్టి మరమ్మతులకు తీసుకెళుతున్న డ్రైవర్లు

కొల్లూరు: భట్టిప్రోలు, రేపల్లె మండలాల పరిధిలోని 26 గ్రామాల్లో సుమారు 20 వేల మందికి పైగా ప్రజలు వరద ముంపు బారిన పడ్డారు. ఇప్పుడిప్పుడే ఇళ్లకు తిరిగొస్తున్నారు. పనికిరాకుండా పోయిన వస్తువులను తొలగించి, మిగిలిన వాటిని శుభ్రపరుచుకునే పనిలో రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారు. కృష్ణా నదికి ఉన్న పళంగా వరదలు రావడంతో పంట పొలాల్లో వేలాది సంఖ్యలో విద్యుత్తు మీటర్లు పూర్తిగా నీట మునిగిపోయాయి. నదీ పరీవాహక గ్రామాల్లో పసుపు, కంద, అరటి, తమలపాకు, కూరగాయలు, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలను మోటార్ల ఆధారంగానే రైతులు సాగు చేస్తున్నారు. వరదకు మోటార్ల నీట మునిగాయి. ఒక్కో దాని రిపేరుకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేల వరకు ఖర్చు అవ్వడంతో రైతులకు గోరుచుట్టుపై రోకలిపోటులా మారింది. కొల్లూరు మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో 3, 531 విద్యుత్తు మోటార్లు వరద నీట మునిగాయి. భట్టిప్రోలు, రేపల్లె మండలాలో కలుపుకుంటే వీటి సంఖ్య మరింత పెరగనుంది. ఈలెక్కన మోటర్ల మరమ్మతులకే రూ. 1.59 కోట్ల నుంచి రూ. 2.12 కోట్ల వరకు ఖర్చు అవ్వనున్నట్లు రైతులు వాపోతున్నారు.

భారీగా వాహనాలు మునక

వరద ప్రభావిత ప్రాంతాల్లో కృష్ణమ్మ ప్రవాహం ఇళ్ల పైకప్పుల నుంచి వెళ్లడంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కారులు, ట్రాక్టర్లు, లారీలు వంటి వాహనాలు మూలనపడ్డాయి. ఫ్రిజ్‌లు, కూలర్లు, వాషింగ్ మెషిన్‌లు, టీవీలు ముంపునకు గురయ్యాయి. లెక్కకు అందని సంఖ్యలో వాహనాలు, ఎలక్ట్రికల్ వస్తువులు వరద నీటిలో మునగడంతో వాటి మరమ్మతులు లంక ప్రజలకు తలకు మించిన భారంలా మారనుంది. నీట మునిగిన ఒక్కో ద్విచక్ర వాహనం మరమ్మతుకు రూ. 10 వేల వరకు ఖర్చు అవుతుంది. ఇక ఆటోలు, లారీలు, కారులకు రూ. 20 వేల నుంచి రూ. 40 వేల వరకు ఖర్చయ్యే అవకాశం ఉంది. టీవీలు, ఫ్రిజ్‌లు వంటి వాటి మరమ్మతులకు రూ. 5 వేలకు పైబడి అవుతుంది. వీటి మరమ్మతులకే రూ. 3 కోట్ల పైబడి కానుంది.



ఈపూరులంకలో నీట కొట్టుకుపోకుండా తాళ్లతో కట్టి ఉంచడంతో పాడైన బైకు



సుగ్గునలంకలో వరద నీటిలో తడిసిన మోటార్

వాణిజ్యం

నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శుక్రవారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. 6,500 గరిష్ఠం : రూ. 9,200

మోడల్ ధర రూ. 7,800

క్లుప్తంగా

వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి



పట్నంబజారు: వినాయ చవితి మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలకనుగుణంగా నడుచుకోవాలని ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్‌చార్జి డీఎస్పీ బి.వి.సుబ్బారావు కోరారు. నాజ్‌సెంటర్‌లోని కళ్యాణ మండపంలో శుక్రవారం వినాయక చవితి మండపాల నిర్వాహకులతో కొత్తపేట, పాతగుంటూరు, లాలాపేట పోలీసు స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలతో కలసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ సుబ్బారావు మాట్లాడుతూ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. మండపాలు ఏర్పాటు చేసుకునే సమయంలో వాహనదారులకు ఇబ్బంది లేకుండా నిర్మించుకోవాలన్నారు. ప్రకటించిన మార్గంలోనే నిమజ్జనాన్ని జరపాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తపేట సీఐ ఎం.వీరయ్య, ఎస్‌ఐలు రమేష్, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

లారీ ఢీకొని 11 గొర్రెలు మృతి

తెనాలి రూరల్: లారీ ఢీకొని గొర్రెలు మృతి చెందిన ఘటన తెనాలి మండలం కొలకలూరు వంతెన వద్ద గురువారం అర్ధరాత్రి దాటాక చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు.. సత్తెనపల్లి నుంచి ఊక లోడుతో దుగ్గిరాల వెళుతున్న లారీ కొలకలూరు వంతెన వద్ద రోడ్డుపై వెళుతున్న గొర్రెలను ఢీకొట్టింది. ఈ ఘటనలో 11 గొర్రెలు మృతి చెందగా, ఎనిమిది గాయపడ్డాయి. కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలానికి చెందిన కల్లూరు వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్‌ఐ ప్రతాప్ శుక్రవారం రాత్రి తెలిపారు.

వరద బాధితులను ఆదుకుంటాం

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



కొత్తూరులంకలో కోతకు గురైన ఒడ్డును పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి, జిల్లా కలెక్టర్

తెనాలి/కొల్లిపర: జిల్లాలో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లోని బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. కొల్లిపర మండలంలో వరద ముంపునకు గురైన అన్నవరపు లంక, కొత్తూరులంక గ్రామాలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహాతో కలిసి శుక్రవారం కేంద్ర మంత్రి పరిశీలించారు. కొత్తూరులంకలో మంత్రి చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిలు ద్విచక్ర వాహనంపై ప్రయాణించిన నది కోతకు గురైన గట్టును పరిశీలించారు. అన్నవరపులంకలోనూ నది గట్టును చూశారు. అక్కడ గ్రామస్తుల వినతితో కాజ్ వే నిర్మాణానికి త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తామని తెలిపారు. వరదలకు ఇళ్లు, పంట పొలాలకు నష్టం జరిగిన బాధితులతో మాట్లాడారు. అన్నవరపు లంకలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. పంట నష్టపోయిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బీమా పరిహారం లేదా ప్రత్యేక గ్రాంట్ల ద్వారా ఆర్థికసాయం అందిస్తామని మంత్రి చంద్రశేఖర్ చెప్పారు. పది లంక గ్రామాల్లోని పది వేల మందికి సంబంధించి తెనాలికి దగ్గరగా ఉండే కాజ్‌వే నిర్మాణానికి వ్యయ అంచనాలను తయారు చేసి ముందుకు వెళతామన్నారు. కొత్తూరులంకలో నది వైపు నేల కోతకు గురికాకుండా దీర్ఘకాలిక ప్రణాళికగా రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వరద తగ్గడంతో పంట నష్టంపై అంచనాలు రూపొందిస్తామని చెప్పారు. 10వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. లంక గ్రామాల్లో శాశ్వత పరిష్కారంగా రోడ్ కనెక్టివిటీకి, రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని పేర్కొన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహనరావు, ప్రత్యేక అధికారులు డీసీవో వీరాచారి, జిల్లా మత్స్యశాఖ అధికారి గాలి దేముడు, కొల్లిపర మండల తహశీల్దార్ సిద్దార్థ, ఎంపీడీవో విజయలక్ష్మి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ రవి వడ్లమాను, వైస్‌చైర్మన్ పి.రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులు

పట్నంబజారు: ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీపార్క్ వద్ద ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను నగర వాసులకు పంపిణీ చేశారు. మట్టి విగ్రహాల ఉపయోగాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వాడాలని పర్యావరణ ఇంజనీర్ ఎం. నారాయణ తెలిపారు. కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది, జోనల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యార్డులో 45,248 బస్తాల మిర్చి విక్రయం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 37,500 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 45,248 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.7,500 నుంచి రూ. 15,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.7,500 నుంచి 18,500 వరకు లభించింది. ఏసీ కామన్ రకం మిర్చి రూ. 8,000 నుంచి రూ. 16,000 వరకు లభించింది. ఏసీ ప్రత్యేక రకం రూ. 9,000 నుంచి రూ. 18,600 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,500 నుంచి రూ.11,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 16,839 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

క్షేత్రస్థాయిలో పత్తి సాగు పరిశీలన



పంటను పరిశీలిస్తున్న ప్రతినిధుల బృందం

గుంటూరు రూరల్: పత్తి సాగుకు ప్రోత్సాహం అందించేందుకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఫర్ కాటన్ రీసెర్చ్ (సీఐసీఆర్) డైరెక్టర్ డాక్టర్ వైజీ ప్రసాద్‌తో కూడిన ప్రతినిధుల బృందం పర్యటన చేపట్టింది. ప్రత్తిపాడు మండలంలోని కొర్నెపాడు గ్రామంలో పత్తి పొలాలను శుక్రవారం ప్రతినిధులు సందర్శించారు. తక్కువ పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యతను వివరించారు. హెచ్‌డీపీఎస్ టెక్నాలజీ గురించి తెలిపారు. రైతులు ఆదరించడంతో ఈ విషయంలో ఆదర్శ గ్రామంగా కొర్నెపాడు అవతరించిందన్నారు. దీనివల్ల గులాబీ రంగు కాయతొలిచే పురుగుల బెడద తీరుతుందని చెప్పారు. ప్రత్యేకంగా రూపొందించిన పత్తి సేకరణ నిల్వ సంచులను దర్శి, గుంటూరుకు చెందిన కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్తలు పంపిణీ చేశారు. సీడ్స్ ఏషియన్ అగ్రిజెనెటిక్స్ లిమిటెడ్ ప్రతినిధులు పంట గురించి వివరించారు. వ్యవసాయాభివృద్ధిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత యొక్క ప్రాముఖ్యతను తెలియజేసిన నూజివీడు సీడ్స్‌ను రైతులు అభినందించారు. కార్యక్రమంలో లాంఫాం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

డిసెంబర్ 17 నుంచి విజ్ఞాన్‌లో అంతర్జాతీయ సదస్సు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్ తదితరులు

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో డిసెంబర్ 17వ తేదీ నుంచి రెండు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ '' ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా : రీసెర్చ్ ప్రయారిటీస్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్'' పై సదస్సు ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అపారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలైన్ డీఆరోస్ హుగెస్, ఐసీఆర్ఏఎఫ్ వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రవి ప్రభు, ఆంగ్రూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీ దేవి, డాక్టర్ వైఎస్ఆర్ హెచ్‌యూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కే.గోపాల్, పీపీఏఐ ప్రెసిడెంట్ డాక్టర్ బి.శరత్‌బాబులు హాజరుకానున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆపన్న హస్తం



మినీ లారీలో బిస్కెట్ ప్యాకెట్లను పంపుతున్న కంపెనీ ప్రతినిధులు

మేడికొండూరు: వరద బాధితుల సహాయార్థం జోసిల్ కంపెనీ యాజమాన్యం ఆపన్న హస్తం అందించింది. మండలంలోని నరసరావుపేట రోడ్‌లో ఉన్న డోకిపర్ జోసిల్ కంపెనీ యాజమాన్యం రూ.2 లక్షల విలువ చేసే బిస్కెట్ ప్యాకెట్లను మినీ లారీలో వరద బాధితుల కోసం తరలించింది. తుళ్లూరు, కొల్లిపర మండలాల్లోని బాధితులకు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేసినట్లు యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో కంపెనీ సెక్రెటరీ డీజీఎం ఫైనాన్స్ కె. రఘురాం, సీనియర్ మేనేజర్ అడ్మినిస్ట్రేషన్ బి శేషగిరిరావు, కంపెనీ ఉత్పత్తుల కొనుగోలు మేనేజర్ ఎస్.కృష్ణ ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రవంకలో గుర్రపు డెక్క తొలగించండి

- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు
- చంద్రవంక వాగు, నెహ్రూనగర్ బ్రిడ్జిల పరిశీలన
- విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు



చంద్రవంక వాగును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

మాచర్ల చంద్రవంక వాగులో ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్క, చెత్త తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.అరుణ్‌బాబు రెవెన్యూ, పురపాలక సంఘ అధికారులు ఆదేశించారు. మరలా వరద వస్తే ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారీ వర్షాలకు చంద్రవంక వాగు పొంగిపొర్లటం, మాచర్ల–జమ్మలమడక వెళ్లే రహదారిలో రెండు రోజులపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం పర్యటించారు. చంద్రవంక వాగు, నెహ్రూనగర్ బ్రిడ్జిలను పరిశీలించారు. చంద్రవంక వాగు ఎంత ఎత్తులో పొంగి పొర్లుతుంది, వాగుకు నీరు ఎందుకు ఎక్కువగా వస్తున్నాయి, ప్రవాహానికి ఏమైనా అడ్డు పడుతున్నాయా అని తెలుసుకున్నారు. పట్టణ, చంద్రవంక మ్యాప్‌ను తెప్పించి పరిశీలించారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి ఉద్యోగులతో మాట్లాడారు. డ్రస్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పురపాలక సంఘ, మైనర్, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. పెద్ద కాలువ వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పెద్ద కాలువ వద్ద బారికేడ్ల ఏర్పాటు, రాత్రివేళ నిమజ్జనానికి లైట్లు, పోలీసు కంట్రోల్ రూం, పోలీసు సిబ్బందిని 24గంటలు నిమజ్జన ప్రాంతంలో అందుబాటులో ఉంచాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసేందుకు అన్నీ శాఖాధికారులు పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట గురజాల ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి, తహసీల్దార్ జియా ఉల్ హుక్, పురపాలక సంఘ రెవెన్యూ ఆఫీసర్ పఠాన్ అబ్జల్ ఖాన్, ఏఈ ఆదిత్య, సీఐలు ప్రభాకర్‌రావు, షేక్ నఫీజ్‌ఖాన్, మైనర్ ఇరిగేషన్, పురపాలక సంఘ, రెవెన్యూ, ఆర్ అండ్ బీ అధికారులు ఉన్నారు.

పల్నాడు ఖ్యాతిని ప్రపంచానికి చాటిన సంతోష్

రెంటచింతల: ఇటీవల శ్రీలంక దేశంలోని కలుతర నగరంలో నిర్వహించిన కామన్వెల్త్ 2024 చదరంగం(చెస్) అండర్–18 పోటీలలో దేశానికి ప్రాతినిధ్యం వహించి బంగారు, రజత పతకాలను సాధించిన రెంటచింతలకు చెందిన అజయ్ సంతోష్ పర్వతరెడ్డి అసాధారణ ప్రతిభతో పల్నాడు ప్రాంత ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాడు. ఇప్పటికే అంతర్జాతీయ ప్రమాణాన్ని 2400 ఫిడేల్లో రేటింగ్ పాయింట్లతో అజయ్ సంతోష్ పర్వతరెడ్డి ఐఎం నార్మ్స్ సాధించాడు. అండర్–18 విభాగంలో దేశానికి ప్రాతినిధ్యం వహించి విశేష ప్రతిభ కనబరచడంతో భారత జట్టు ఓపెన్, బ్లిట్జ్ విభాగాలలో బంగారు, ర్యాపిడ్ విభాగంలో రజత పతకాలను సాధించి నిర్వాహకుల నుంచి రూ.75 నగదు బహుమతిని అందుకున్నారు. ఆగస్టులో దుబాయిలో జరిగిన 30వ అబుదాబి అంతర్జాతీయ చదరంగం ఫెస్టివల్ పోటీలలో అజయ్ సంతోష్ విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. చదరంగంలో అత్యున్నత స్థాయికి చేరుకుని భారతదేశం గర్వించదగ్గ క్రీడాకారుడిగా ఖ్యాతి పొందుతున్న అజయ్ సంతోష్ పర్వతరెడ్డి ఈ ఏడాది అక్టోబర్ 28 నుంచి నవంబర్ 10 వరకు బ్రెజిల్‌లో జరగనున్న ప్రపంచ యూత్ చెస్ చాంపియన్‌షిప్ 2024 ఎంపికైనట్లు తల్లిదండ్రులు వెంకట మయూర్ బాబు, సంధ్యారాణి తెలిపారు. గ్రామానికి పేరు తీసుకువస్తున్న అజయ్ సంతోష్ పర్వతరెడ్డిని పలువురు అభినందించారు.

యుడైస్‌లో కచ్చితమైన సమాచారం ఇవ్వాలి

విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ ఆర్ఎస్ గంగాభవాని



నరసరావుపేట రూరల్: యుడైస్‌ను పొరపాటు లేకుండా పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ నోడల్ అధికారి, రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష ఆర్ఎస్ గంగాభవాని తెలిపారు. లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం జిల్లా విద్యాశాఖ, ఉప విద్యాశాఖ, మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గంగాభవాని మాట్లాడుతూ యుడైస్‌లో ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. స్కూల్ ప్రొఫైల్, టీచర్స్ డేటా, స్టూడెంట్స్ ప్రొఫైల్‌లో యధార్థ సమాచారం ఇవ్వాలన్నారు. దీని ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకుంటాయని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్‌లు హైస్కూల్స్‌లోనే ఉండాలన్నారు. ఎక్కడైన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉంటే వాటిని హైస్కూల్స్‌కు మార్చాలని తెలిపారు. మండలాన్ని, విద్యార్థులను, ఉపాధ్యాయులను సమానంగా కాంప్లెక్స్‌లకు విభజించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు తరచూ పాఠశాలలను సందర్శించాలన్నారు. రిపోర్ట్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. సర్దుబాటులో భాగంగా జిల్లాలో 483మంది ఉపాధ్యాయులను అవసరం ఉన్న చోట్లకి మార్పు చేయడం జరిగిందన్నారు. అకడమిక్ క్యాలెండర్‌ని అన్ని పాఠశాలలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టంచేశారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిలా విద్యాశాఖ అధికారి ఎంవై వెంకటేశ్వర్లు, ఉప విద్యాశాఖ అధికారి వేణు, ఏసుబాబు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు పాఠశాలల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

మహిళపై లైంగిక దాడికి యత్నం

నరసరావుపేట రూరల్: వివాహితపై యువకుడు లైంగిక దాడికి యత్నించిన ఘటన ఎస్ఆర్‌కేటి కాలనీ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. నెల్లూరు జిల్లా కొవ్వూరు మండలానికి చెందిన మహిళ పిడుగురాళ్లలో బాషా అనే వ్యక్తి ఇంట్లో పని కోసం వచ్చింది. శుక్రవారం తన స్వగ్రామం కొవ్వూరు వెళ్తా అని బాషాకు చెప్పడంతో నరసరావుపేటలో బస్సు ఎక్కించేందుకు ఎస్ఆర్‌కేటి కాలనీకి చెందిన సాయిని ఆమె వెంట పంపించాడు. సాయి మహిళను ఎస్ఆర్‌కేటి కాలనీ సమీపంలోని పంట పొలాల్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి ప్రయత్నించాడు. మహిళ ప్రతిఘటించడంతో ఆమెపై దాడి చేశాడు. మహిళ కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి రావడంతో సాయి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు జి.రామకృష్ణ, వి.కోటనాయక్‌లు బాధితురాలిని పరామర్శించారు. ప్రజాసంఘాల నాయకుల సహకారంతో బాధిత మహిళ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ మానసిక స్థితి సరిగా లేదని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ ప్రియాంక తెలిపారు.

మట్టి ప్రతిమలతో వినాయకచవితి నిర్వహించుకోవాలి

- ప్రజలను కోరిన పర్యావరణ ఇంజినీరు సుధ
- పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి విగ్రహాలు పంపిణీ



మట్టి ప్రతిమలనే వాడాలంటూ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇంజినీరు కురుభ సుధ



ఉచితంగా వినాయకుని ప్రతిమలు అందజేస్తున్న ఇంజినీరు కురుభ సుధ

నరసరావుపేట: మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిమలనే వాడి పర్యావరణ అనుకూలమైన వినాయక చవితి నిర్వహించుకోవాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంట్ అసిస్టెంట్ ఇంజినీరు కురుభ సుధ ప్రజలను కోరారు. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం గుంటూరుకు చెందిన తమ శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని పురపాలక కార్యాలయం, రైల్వేస్టేషన్ రోడ్డులలో మట్టి వినాయకుని ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. మట్టి వినాయకులనే వాడాలంటూ పోస్టర్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ విగ్రహాల తయారీకి సహజ సిద్ధమైన రంగులు, ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నార వంటి పదార్థాలను వినియోగించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలలో జిప్సమ్, గంధకం, మెగ్నీషియం, కాడ్మియం, పాదరసం, ఆర్సినిక్, తగరం, కర్బనం వంటి ప్రమాదకరమైన రసాయనాలు ఉండుట వలన జలవనరులు కలుషితమౌతాయని, అందువలన ఆయా విగ్రహాలను పూజలకు వాడరాదని సూచించారు. విగ్రహాల అలంకరణకు వాడే ప్లాస్టిక్, థర్మాకోల్ వంటి వస్తువుల వలన జలవనరులు కలుషితమౌతాయన్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల వలన నీటిలోని జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకమౌతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవుల మనుగడ సాధ్యమౌతుందన్నారు. సిబ్బంది కె.సుమంత్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

మార్టూరు: జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించాడు. ఈ ఘటన మార్టూరు సమీపంలో జరిగింది. సీఐ మద్దినేని శేషగిరిరావు వివరాల మేరకు.. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం అగతవరప్పాడు గ్రామానికి చెందిన షేక్ కాలేషావలి (40) గురువారం మార్టూరులోని బంధువుల ఇంటికి వచ్చాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో స్థానిక అంబేడ్కర్ కాలనీ ఎదురుగా రహదారి దాటుతున్న కాలేషా వలిని చెన్నై నుంచి గుంటూరు వెళ్తున్న 12 టైర్ల లారీ అతివేగంగా ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. శుక్రవారం ఉదయం మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసుల లారీ డ్రైవర్ గొర్రె సాంబశివరావుపై కేసు నమోదు చేశారు. కాలేషావలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

COACHING
■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ (EAPCET-2025 AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర: శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

DISTANCE EDUCATION
■ ఓపెన్ 10th, ఇంటర్ & B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

HOME TUTIONS
■ Inter/ EAPCET/ NEET / X- రెగ్యులర్, డిప్లెన్స్ బయోలజీ, జువాలజీ, బోటనీ, 6th - 10th-డిప్లొమో, IIT, కెమిస్ట్రీ హోమ్ ట్యూషన్స్ చెప్ప బడును. సంప్ర: 95025 47748

REAL ESTATE
■ రాజధానికి అతి చేరువలో అమరావతి పట్టణమునకు అనుకొని రాబోవు అవుటర్ రింగ్ రోడ్డుకు 1KM దూరంలో CRDA ఓపెన్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 9966201478
■ గుంటూరు సిటీలో 1000Sft, 2BHK 25 లక్షలు & 2000 Sft, 3BHK Duplex House 1.2 Cr & తాడేపల్లిలో 1611 Sft 3 BHK 68 లక్షలు 9966960009
■ గుంటూరు సిటీ లిమిట్స్‌లో డెవలప్‌మెంట్స్ కొరకు స్థలములు కావలెను. కాంట్రాక్ట్ పద్ధతిలో ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. స్కందమాత ఎంటర్‌ప్రైజెస్, గుంటూరు. 98850 43899
■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ఫ్లాట్స్ అ/కొ సంప్ర: జనచైతన్య ఫ్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677

FLAT FOR SALE
■ గుంటూరు, కొరిటెపాడు సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై: 7989456509, 9542757575
■ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ॥అ॥ల 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై: 7989456509, 9542757575
■ బ్రాడీపేట 6/19 Rainbow Rich Land సూపర్‌డీలక్స్ 3 BHK 1800 Sft తూర్పు ఉత్తరం ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా కలవు. సంప్ర: 9704139333, 9885700115
■ వర్షిక నివాస్: ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వేగేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2BHK ఫుల్ ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్ 40 లక్షలకే. ఫోన్ 98481 10543, 70936 09070

HOUSE FOR SALE
■ లాలాపేట మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంకు వెనుక, మేదర బజార్ నందు 95 గజాల ఉత్తరం ఫేసింగ్ G+2 కమర్షియల్ + రెసిడెన్షియల్ హౌస్ అమ్మకమునకు కలదు. ఫోన్ : 88852 04816

OLD BUILDINGS
■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర: 9703290782, 9700442419

PLOT FOR SALE
■ గుంటూరు గోరంట్ల లాంఫామ్ ఎదురు అంజలి 3వ లే అవుట్‌లో Plot No-420 అమ్మబడును. సీడ్ క్యాపిటల్ గజాలు 100,200, 400 అమ్మదలచిన వారు సంప్రదించండి: 98664 10052

SALE / RENT
■ For Sale or Rent.. Plug and Play, Fully furnished Commercial floor... Separate cabins with ACs, Fans, Intercom, CC tv, Internet connection., ready to occupy.. 1350 Sft, 35 Sqr Yds common area. 5/4, Arundelpet, Guntur.. (1 Cabin + 2 seats also available @10k/Month) Direct: 7997993989

FOR LEASE
■ పిడుగురాళ్ళ గంగమ్మగుడి సెంటర్, మెయిన్ రోడ్డులో గత 24 సం॥ల నుండి 25 బెడ్స్ రన్నింగ్ మెటర్నిటీ హాస్పిటల్ ఫుల్ ఎక్విప్‌మెంట్‌తో లీజుకు ఇవ్వబడును. ✆ 9440185589

TOLET
■ గుంటూరు చంద్రమౌళినగర్ 3/1 నందు 1వ అంతస్థులో 3 రూములు, హాలు విత్ ఎటాచ్డ్ బాత్ రూమ్, 2వ అంతస్థులో పెద్ద హాలు కమర్షియల్ పర్పస్‌కు బిల్డింగ్ అద్దెకు కలదు. 8465901139
■ గుంటూరు బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్, రెండు పెట్రోల్ బంక్‌ల మధ్య ఉన్న కోటక్ బ్యాంక్ పైన 1వ ఫ్లోర్‌లో-2200 Sft ఆఫీసులకు/ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. సెల్లార్ సౌకర్యం. 98490 94439.

SERVICES
■ సత్తెనపల్లిలో ప్రముఖ పాలిక్లినిక్ నందు డాక్టర్స్‌కి ఉచితముగా ఓ.పి క్యాబిన్స్ ఇవ్వబడును. 9246480320

BOREWELLS
■ విజయబోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా L.V.R క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

PEST CONTROL
■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978872824, 9848131213

WANTED
■ గుంటూరులో ఫ్లేవర్స్ ఓషన్ ఐస్‌క్రీమ్ కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డీలర్స్ కావలెను. అర్హత, అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం 9032575249
■ నిరుద్యోగులకు శుభవార్త, నెలకు లక్షకు పైగా సంపాదన, గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్‌ఆఫీస్‌నందు మార్కెటింగ్ సిబ్బంది& ఆఫీస్ ఇన్‌ఛార్జ్ మేడమ్ కావలెను 8919352997
■ Wanted Male and Female work for MNC company Qul 10th to degree sal 15k to 25k Cont: 9030612463 (Work from Home available)
■ Wanted Girls aged 18-24 years to work as sales girls in a Jewellery Showroom, fruit market, Lalapet, Guntur 9700311201
■ Wanted Audit Assistants / Accountants. Qua: B.Com / M.Com / MBA (Fin.) / CA / CMA Inter - SKVR & Associates, Plot No: 103, Fortune Towers, Near Manipal Hospitals, Guntur Dt. ✆ 89774 46166
■ గుంటూరులో పనిచేయుటకు ఆటో డ్రైవర్లు పార్ట్ టైం/ ఫుల్ టైం డెలివరీ బాయ్స్ ఏరియాల వారీగా కమీషన్ బేసిక్ పై లైన్ సేల్స్ మెన్ కావలెను. 90322 80008
■ గుంటూరు రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవంగల కాంటినెంటల్, చైనీస్, పిజా, బర్గర్, మాగి, అన్ని రకాల స్నాక్స్ చేయుటకు చెఫ్ మరియు అసిస్టెంట్ కావలెను. ✆ 8465901139
■ నరసరావుపేట దగ్గర, ప్రముఖ ఆక్వా కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ విభాగం నందు పనిచేయుటకు B.SC కెమిస్ట్రీ డిగ్రీ కలిగిన యువకులు కావలెను. బయోడేటా పంపవలసిన Mail Id:admin@valvin.in ఇంటర్వ్యూ తేది 10-09-2024 ✆ 96639 09856, 94414 84802
■ We are looking for(ANM or GNM) Senior Nursing Staff M & F with 2 or 3years Pediatric or ICU experience Receptionist with one year experience cont:6301115271
■ ప్రముఖ బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, ఎడ్యుకేషన్, MNCలో పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన Age: 18 to 40॥ IT/Non IT Sector ఆఫీసు మరియు ఇంటినుండే పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. Applee Training Centre. 113, Brodipet, Guntur. 7013620244, 9652976113
■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి+భోజనం జీతం 20K.ఫోన్: 8977639882, 8977639883

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ... పాఠకులు ... బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి బిజినెస్
శనివారం
7-9-2024

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
1,017	293
81,184	24,852

విదేశీ సూచీలు (శుక్రవారం రాత్రి 11.30 గంటలకు)

సూచీ	విలువ		మార్పు
నాస్డాక్	16,709	▽	418
డోజోన్స్	40,402	▽	362
ఎఫ్టీఎస్ఈ 100	8,181	▽	60
డాక్స్	18,302	▽	275
షాంఘై	2,766	▽	23
నికాయ్	36,657	▽	266

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో)

ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	71,329	△	233
బంగారం (99.5 స్వచ్ఛత)	71,047	△	235
వెండి (కేజీ)	81,406	△	567

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎసబం	83.57	84.59
£	బ్రిటన్ పౌండ్	ఎసబం	109.25	118.86
€	యూరో	ఎసబం	91.95	94.34
¥	జపాన్ ఎన్ (100)	ఎసబం	57.81	59.13
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎసబం	55.56	57.52
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	62.23	66.94
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.50	23.05
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.98	23.76
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.97	12.79

సెప్టెంబర్ మాసం...

ఐపీఓల వర్షం!

ఈ నెలలో 15కు పైగా పబ్లిక్ ఇష్యూలు • 2010 నాటి 14 ఏళ్ల రికార్డు బ్రేక్ అయ్యే చాన్స్...

వరుస ఐపీఓలతో సెప్టెంబర్ నెలలో స్టాక్ మార్కెట్ కళకళలాడనుంది. ఇప్పటికే గాలా ప్రెసిషన్ ఇంజనీరింగ్, బాజార్ స్టయిల్ రిటైల్ ఇష్యూలు పూర్తయ్యాయి. ఇంకా అనేక ఇష్యూలు నిధుల సమీకరణ బాటలో ఉన్నాయి. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్‌తో పాటు నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, గరుడా కన్‌స్ట్రక్షన్స్, మన్బా ఫైనాన్స్ సహా అనేక కంపెనీలు పబ్లిక్ ఇష్యూల మోత మోగించనున్నాయి. దీంతో 2010 సెప్టెంబర్ నెల 15 ఐపీఓల రికార్డు తుడిచిపెట్టుకుపోవచ్చనేది మార్కెట్ వర్గాల అంచనా. ఇన్వెస్టర్ల నుంచి పటిష్టమైన డిమాండ్‌కు సెకండరీ మార్కెట్లో నెలకొన్న ఉత్సాహం తోడవడంతో మరిన్ని కంపెనీలు ఐపీఓల బాట పట్టేందుకు దోహదం చేస్తోందని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు చెబుతున్నారు. 'వచ్చే కొన్ని వారాల్లో చాలా కంపెనీలు పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఉన్నాయి. ఇటీవలి ఐపీఓలకు బలమైన డిమాండ్‌తో పాటు దేశీయ, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి నిధుల ప్రవాహం తగినంతగా ఉండటం కూడా దీనికి ప్రధాన కారణం'. మరోపక్క తాజా ఇష్యూలు లిస్టింగ్‌లోనూ, ఆ తర్వాత కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలు పంచడం మార్కెట్లో మరింత జోష్ నింపుతోంది' అని కోటక్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ ఎండీ వి. జయశంకర్ పేర్కొన్నారు.

> స్టాక్ మార్కెట్ జోరు నేపథ్యంలో పబ్లిక్ ఆఫర్లు (ఐపీఓ) వెల్లువెత్తుతున్నాయి. సెప్టెంబర్ నెలలో ఇష్యూల వర్షం కురవనుంది. 2010 సెప్టెంబర్‌లో అత్యధికంగా 15 ఐపీఓలతో రికార్డు నమోదైంది. ప్రస్తుతం ప్రైమరీ మార్కెట్లో జోరు చూస్తుంటే ఈ ఏడాది ఆ 14 ఏళ్ల రికార్డు బద్దలయ్యే అవకాశం కనిపిస్తోంది.

విదేశీ పోర్ట్‌ఫోలియో నిధుల వెల్లువ...

ఈ ఏడాది ఇప్పటిదాకా విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) రూ.55,300 కోట్ల నిధులను ఐపీఓల్లో కుమ్మరించారు. మరోపక్క, సెకండరీ మార్కెట్లో రూ.2,700 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. రూ. 6,560 కోట్ల బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ భారీ ఇష్యూ 9న మొదలవుతోంది. దీని ప్రైస్ బ్యాండ్ రూ.66–70. టోలిన్స్ టైర్స్ రూ.230 కోట్ల నిధుల కోసం 9న మార్కెట్ తలుపుతడుతోంది. ఇక పీఎన్ గాడ్గిల్ జ్యువెల్లర్స్ రూ.228–240 ధరల శ్రేణితో ఈ నెల 10న ఐపీఓకు వస్తోంది. గతేడాది సెప్టెంబర్లో వచ్చిన రూ.11,893 కోట్ల విలువైన 14 ఐపీఓలే ఇటీవలి కాలంలో అత్యధికంగా నిలుస్తున్నాయి. 2024 ఆగస్టులో 10 కంపెనీలు రూ.17,076 కోట్ల నిధులను సమీకరించాయి. 'మెరుగైన వ్యాపారావకాశాల నేపథ్యంలో భారత కార్పొరేట్ సంస్థలు ప్లాంట్ల విస్తరణతో పాటు కంపెనీల కొనుగోళ్ల జోరు పెంచాయి. మరో పక్క, పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల గడువు ఆరు నెలలు మాత్రమే. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్నెల్ల గడువు సెప్టెంబర్‌తో ముగియనుంది. ఈలోపు ఐపీఓ పూర్తి చేయక పోతే, మళ్లీ ఆడిట్ చేయడంతో పాటు ఐపీవో ముసాయిదా దరఖాస్తు పత్రాలను మార్చాల్సి ఉంటుంది. దీని వల్ల ఇష్యూ జాప్యానికి దారితీస్తుంది. అందుకే కంపెనీలు వరుసకడుతున్నాయి' అని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ రవి శంకర్ చెప్పారు.

– సాక్షి, బిజినెస్ డెస్క్



ఎగబడుతున్న ఇన్వెస్టర్లు..


లిస్టింగ్‌లో అసాధారణ లాభాలిస్తుండటంతో ఇటీవలి కాలంలో మార్కెట్లోకి ఏ ఐపీఓ వచ్చినా రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడిపోతున్నారు. ఈ నెల 4న ముగిసిన రూ.168 కోట్ల గాలా ప్రెసిషన్ ఇష్యూ 201 రెట్లు అధికంగా సబ్‌స్క్రయిబ్ అయింది. బాజార్ స్టయిల్‌కు 41 రెట్ల స్పందన లభించింది. అంతక్రితం ఎకోస్ మొబిలిటీకి 64 రెట్లు సబ్‌స్క్రిప్షన్ లభించింది. అంతేకాదు, ఇది 32 శాతం ప్రీమియంతో లిస్టయింది కూడా. ప్రీమియర్ ఎనర్జీస్ 87 శాతం, ఓరియంట్ టెక్నాలజీస్ 48 శాతం చొప్పున లిస్టింగ్ లాభాలను పంచాయి. ఆగస్టులో లిస్టయిన 8 ఐపీఓల సగటు లాభం 36 శాతం కావడం గమనార్హం.

క్యూలో ఉన్న ఐపీఓలు...

కంపెనీ	సమీకరణ (రూ. కోట్లలో)
ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రా	7,000
బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్	6,560
నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్	3,000
పీఎన్ గాడ్గిల్ జ్యువెలర్స్	1,100
క్రాస్ లిమిటెడ్	500
వెస్టర్న్ క్యారియర్స్	*500
నార్తర్న్ ఆర్క్	*500
ఆర్కేడ్ డెవలపర్స్	430
శివాలిక్ ఇంజనీరింగ్	*335
టోలిన్స్ టైర్స్	230
శ్రీ తిరుపతి బాలాజీ ఆగ్రో	170
డిఫ్యూజన్ ఇంజనీర్స్	150

* ఆఫర్ ఫర్ సేల్ అదనం.

డీమ్యాట్ ఖాతాలు రయ్.. రయ్!



మార్కెట్ రికార్డులు, ఐపీఓల వరదతో కొత్తగా ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆగస్టులో 41.4 లక్షల డీమ్యాట్ ఖాతాలు జత కావడంతో మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 17.1 కోట్లకు దూసుకెళ్లింది. ఇది ఆల్‌టైమ్ రికార్డు.

ఈవీ రంగంలోకి

రిలయన్స్ ఇన్‌ఫ్రా

కన్సల్టెంట్‌గా బీవైడీ మాజీ చీఫ్ సంజయ్ నియామకం



న్యూఢిల్లీ: అనిల్ అంబానీ గ్రూప్‌నకు చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తాజాగా ఎలక్ట్రిక్ కార్లు (ఈవీ), బ్యాటరీల తయారీ విభాగంలోకి ప్రవేశించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రణాళికలకు సంబంధించి వ్యయాలపరంగా సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసేందుకు చైనా దిగ్గజం బీవైడీ ఇండియా మాజీ హెడ్ సంజయ్ గోపాలకృష్ణన్‌ను కన్సల్టెంటుగా నియమించుకున్నట్లు సమాచారం. రిలయన్స్ ఇన్‌ఫ్రా ప్రాథమికంగా ఏటా 2,50,000 ఈవీలతో మొదలుపెట్టి 7,50,000 వాహనాలకు ఉత్పత్తిని పెంచుకోవాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే 10 గిగావాట్ అవర్స్ (జీడబ్ల్యూహెచ్) సామర్థ్యంతో బ్యాటరీల తయారీ ప్లాంటు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలిస్తున్నట్లు వివరించాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం రిలయన్స్ ఇన్‌ఫ్రా జూన్‌లోనే వాహన రంగానికి సంబంధించి కొత్తగా రెండు అనుబంధ సంస్థలను ప్రారంభించింది. రిలయన్స్ ఈవీ ప్రైవేట్ లిమిటెడ్ వీటిలో ఒకటి. అధిక రుణభారం, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న కంపెనీ ఈ కొత్త ఈవీ ప్రాజెక్టులకు నిధులెలా సమకూర్చుకుంటుందనే దానిపై ఇంకా స్పష్టత లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
బ్యాంకుల్లో అప్రెంటిస్‌లుగా గ్రాడ్యుయేట్లకు చాన్స్! | వొడాఫోన్‌కు గోల్డ్‌మన్ శాక్స్ షాక్

రెండు వారాల కనిష్టానికి సెన్సెక్స్

- 24,900 స్థాయి దిగువకు నిఫ్టీ
- అంతర్జాతీయ ప్రతికూలతల ప్రభావం



ముంబై: అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లలోని బలహీనతలకు తోడు దేశీయ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ఉపసంహరణతో శుక్రవారం స్టాక్ సూచీలు ఒకశాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ రెండు వారాల కనిష్టానికి చేరుకోగా.., నిఫ్టీ 24,900 స్థాయిని కోల్పోయింది. ఉదయం స్వల్ప నష్టాలతో మొదలైన సూచీలు క్రమంగా నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ 82,171 వద్ద, నిఫ్టీ 25,094 వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. ఇంట్రాడేలో అన్ని రంగాల షేర్లలో విక్రయాలు వెల్లువెత్తాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,219 పాయింట్లు క్షీణించి 80,981 వద్ద, నిఫ్టీ 344 పాయింట్లు కుప్పకూలి 24801 వద్ద ఇంట్రాడే కనిష్టాలకు దిగివచ్చాయి. చివరికి సెన్సెక్స్ 1,017 పాయింట్లు నష్టపోయి 81,184 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 293 పాయింట్లు పతనమై 24,852 వద్ద నిలిచింది.

నష్టాలు ఎందుకంటే...

ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ప్రభావితం చేసే నిరుద్యోగ రేటు, నాన్‌ఫారం పేరోల్స్ డేటా వెల్లడి (శుక్రవారం రాత్రి)కి ముందు నెలకొన్న అప్రమత్తతతో అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు మూడు వారాల కనిష్ట స్థాయి వద్ద ట్రేడవుతున్నాయి. ఈ ప్రతికూల ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు తమ అంతిమ లబ్ధిదారుల వివరాలు తెలిపేందుకు సెబీ తుది గడువు సెప్టెంబర్ 9న కావడంతో దేశీయ మార్కెట్లో ఎఫ్ఐఐలు అమ్మకాలకు పాల్పడుతున్నారు.

- ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలు లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ శుక్రవారం ఒక్కరోజే రూ.5.49 లక్షల కోట్లు హరించుకుపోయాయి. దీంతో బీఎస్ఈలో మార్కెట్ విలువ రూ.460.18 లక్షల కోట్లు దిగివచ్చింది.
- బజార్ స్టైల్ రిటైల్ లిస్టింగ్ రోజు నామమాత్రపు లాభాలు పంచింది. బీఎస్ఈలో ఇష్యూ ధర రూ.389 వద్ద లిస్టయ్యింది. నష్టాల మార్కెట్లోనూ ఎదురీదడంతో షేరు ఇంట్రాడేలో 11% పెరిగి రూ.431 వద్ద గరిష్టాన్ని తాకింది. చివర్లో లాభాల స్వీకరణతో 3% స్వల్ప లాభంతో రూ.400 వద్ద నిలిచింది.

స్విగ్గీలో 'సీక్రెట్' ఆర్డర్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ కంపెనీ స్విగ్గీ పరిశ్రమలో తొలిసారిగా వినూత్న ఫీచర్‌ను పరిచయం చేసింది. ఫుడ్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో ఇన్‌కాగ్నిటో మోడ్ ద్వారా వినియోగదారు ప్రైవేటుగా ఆర్డర్ చేయవచ్చు. అంటే ఆర్డర్ వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంటాయి. ఇన్‌కాగ్నిటో మోడ్ యాక్టివేట్ చేస్తే చాలు. యాప్ హిస్టరీలో ఆర్డర్ వివరాలు ఎక్కడా కనిపించవు. ఆర్డర్ వివరాలను మాన్యువల్‌గా డిలీట్ చేసే అవసరం లేదని కంపెనీ చెబుతోంది. ఆర్డర్ తాలూకు ఉత్పత్తులు డెలివరీ అయ్యాక ఏవైనా సమస్యలు ఉంటే మూడు గంటలపాటు ట్రాక్ చేసేందుకు వీలు ఉంటుంది.

గాడ్‌ఫ్రే ఫిలిప్స్‌కు బోనస్ జోష్

2:1 నిష్పత్తిలో షేర్ల జారీకి సై

న్యూఢిల్లీ: సిగరెట్ల తయారీ దిగ్గజం గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా తాజాగా వాటాదారులకు బోనస్ షేర్లను ప్రకటించింది. 2:1 నిష్పత్తిలో షేర్ల జారీకి ప్రతిపాదించింది. ఈ అంశాన్ని పరిశీలించేందుకు కంపెనీ బోర్డు సెప్టెంబర్ 20న సమావేశంకానున్నట్లు వెల్లడించింది. వెరసి వాటాదారులకు తమవద్దగల ప్రతీ 1 షేరుకి 2 షేర్లను ఉచితంగా జారీ చేయనుంది.

గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు 13 శాతం దూసుకెళ్లి రూ. 7,204 వద్ద ముగిసింది.



సాక్షి స్పోర్ట్స్



ఇంటర్‌కాంటినెంటల్ కప్: సిరియా ఘనవిజయం

సాక్షి, హైదరాబాద్: ఇంటర్‌కాంటినెంటల్ కప్ ఫుట్‌బాల్ టోర్నీలో సిరియా 2–0తో మారిషస్‌పై ఘన విజయం సాధించింది. ఈ పరాజయంతో మారిషస్ టోర్నమెంట్ నుంచి ఎలిమినేట్ కాగా... సోమవారం జరిగే ఆఖరి పోరులో ఆతిథ్య భారత్‌తో సిరియా తలపడుతుంది. జీఎంసీ బాలయోగి స్టేడియంలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సిరియా ఫుట్‌బాలర్లు ఆరంభం నుంచే మ్యాచ్‌పై పట్టు సంపాదించారు. పదేపదే ప్రత్యర్థి గోల్ పోస్ట్ లక్ష్యంగా దాడులకు పదునుపెట్టారు. కానీ ప్రత్యర్థి డిఫెండర్ బ్రెండన్ సిటోరా చేసిన తప్పిదంతో సిరియా ఖాతా తెరిచింది. ఆట 32వ నిమిషంలో సిటోరా సెల్ఫ్‌గోల్‌తో సిరియా 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత రెండో అర్ధభాగంలో అల్ మవాస్ (70వ నిమిషంలో) సాధించిన గోల్‌తో సిరియా ఆధిక్యం (2–0) రెట్టింపైంది. మరోవైపు మారిషస్ కూడా రెండో సగంలో గోల్ కోసం చేసిన ప్రయత్నాల్ని సిరియా డిఫెండర్లు సమర్థంగా అడ్డుకున్నారు.

ప్రవీణ్ 'పసిడి' వెలుగులు

హైజంప్‌లో స్వర్ణం సాధించిన అథ్లెట్

- భారత్ ఖాతాలో ఆరో స్వర్ణం
- పారిస్ పారాలింపిక్స్ క్రీడలు



ప్రవీణ్

టోక్యోలో జరిగిన గత పారాలింపిక్స్ క్రీడల్లో భారత ఆటగాళ్లు ఐదు స్వర్ణాలు సాధించారు. ఇప్పుడు దానిని మన బృందం అధిగమించింది. 21 ఏళ్ల భారత అథ్లెట్ ప్రవీణ్ కుమార్ దేశానికి ఆరో పసిడి పతకాన్ని అందించాడు. హైజంప్‌లో అతను ఈ మెడల్‌ను గెలుచుకున్నాడు. శుక్రవారం జరిగిన పోటీల్లో భారత్‌కు స్వర్ణానందం దక్కగా.. ఇతర ఈవెంట్లలో మాత్రం నిరాశాజనక ఫలితాలు ఎదురయ్యాయి.

పారిస్: మూడేళ్ల క్రితం టోక్యో ఒలింపిక్స్‌లో రజత పతకంతో సత్తా చాటిన భారత హైజంపర్ ప్రవీణ్ కుమార్ ఈ సారి మరింత బలంగా పైకి లేచాడు. తన ప్రదర్శనను మెరుగుపర్చుకుంటూ అగ్రస్థానాన్ని అందుకున్నాడు. శుక్రవారం జరిగిన పురుషుల హైజంప్ – టి64 ఈవెంట్‌లో ప్రవీణ్‌కు స్వర్ణ పతకం దక్కింది. 2.08 మీటర్ల ఎత్తుకు ఎగిరి ఆసియా రికార్డుతో అతను పసిడిని గెలుచుకున్నాడు. అమెరికాకు చెందిన డెరెక్ లాసిడెంట్ (2.06 మీ.) రజతం గెలుచుకోగా, తెమూర్‌బెక్ గియాజోవ్ (ఉజ్బెకిస్తాన్ – 2.03 మీ.)కు కాంస్యం దక్కింది. ముందుగా 1.89 మీటర్ల ఎత్తుతో మొదలు పెట్టిన ప్రవీణ్ తన ఏడో ప్రయత్నంలో అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేశాడు. పారిస్ పారాలింపిక్స్‌లో శరద్ కుమార్, మరియప్పన్ తంగవేలు తర్వాత భారత్ తరఫున హైజంప్‌లో పతకం సాధించిన మూడో అథ్లెట్‌గా ప్రవీణ్ నిలిచాడు.

కస్తూరికి ఎనిమిదో స్థానం...

మహిళల పవర్‌లిఫ్టింగ్ 67 కేజీల విభాగంలో భారత ప్లేయర్ కస్తూరి రాజమణికి నిరాశ ఎదురైంది. మూడు ప్రయత్నాల్లో రెండు ఫౌల్స్ కాగా, అత్యుత్తమంగా 106 కిలోల బరువు మాత్రమే ఎత్తిన కస్తూరి ఎనిమిదో స్థానంతో ముగించింది. మహిళల కనోయింగ్ 'వా' సింగిల్ 200 మీ. హీట్స్‌లో రాణించిన ప్రాచీ యాదవ్ సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. కనోయింగ్ 'కయాక్' సింగిల్ 200 మీ. కూడా భారత ప్లేయర్ పూజ ఓఝా సెమీస్‌కు చేరింది. పురుషుల 'కయాక్' సింగిల్ 200 మీ.లో యష్ కుమార్ కూడా సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. పురుషుల జావెలిన్ త్రో – ఎఫ్ 54 కేటగిరీలో భారత అథ్లెట్ దీపేశ్ కుమార్ అందరికంటే చివరగా ఏడో స్థానంతో ముగించాడు. అతను జావెలిన్‌ను 26.11 మీటర్ల దూరం విసిరాడు. పురుషుల 400 మీ. – టి47 ఈవెంట్ తొలి రౌండ్ హీట్స్‌లో మూడో స్థానంలో నిలిచి దిలీప్ గవిట్ ముందంజ వేశాడు. మహిళల 200 మీ.–టి12 పరుగు సెమీ ఫైనల్లో రాణించిన సిమ్రన్ ఫైనల్‌కు అర్హత సాధించింది. మహిళల జావెలిన్ త్రో –ఎఫ్ 46లో భావనాబెన్ చౌదరి 39.70 మీటర్లు జావెలిన్‌ను విసిరి ఐదో స్థానంలో నిలిచింది.

బరిలోకి దిగితే పతకం ఖాయమే!



ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రవీణ్ కుమార్ పుట్టుకతోనే వికలాంగుడు. అతని ఎడమ కాలు పూర్తిగా ఎదగకుండా చిన్నగా ఉండిపోయింది. చిన్నతనంలో కొందరు హేళన చేయడం అతడిని తీవ్రంగా బాధపెట్టేది. దీనిని మర్చిపోయేందుకు అతను ఆటలపై దృష్టి పెట్టాడు. వైకల్యం ఉన్నా సరే దానిని పట్టించుకోకుండా మిత్రులతో కలిసి వాలీబాల్ ఆడేవాడు. అయితే అనూహ్యంగా ఒక సారి సాధారణ అథ్లెట్లు పాల్గొనే హైజంప్‌లో అతనికీ అవకాశం దక్కింది. దాంతో అథ్లెటిక్స్‌తో తనకు మరిన్ని అవకాశాలు ఉన్నాయని ప్రవీణ్‌కు అర్థమైంది. సత్యపాల్ సింగ్ అనే పారా అథ్లెటిక్స్ కోచ్ అతనిలో ప్రతిభను గుర్తించి హైజంప్‌పై పూర్తిగా దృష్టి పెట్టేలా చేశాడు. అన్ని రకాలుగా ప్రవీణ్‌ను తీర్చిదిద్దాడు. అనంతరం పారా క్రీడల్లో పాల్గొంటూ అతను వరుస విజయాలు సాధించాడు. టోక్యో పారాలింపిక్స్‌లో రజతం, ఇప్పుడు స్వర్ణంలతో పాటు ప్రవీణ్ వరల్డ్ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఒక రజతం, ఒక కాంస్యం కూడా గెలిచాడు. పారిస్ క్రీడలకు ముందు గజ్జల్లో గాయంతో బాధపడిన అతను సరైన సమయానికి కోలుకొని సత్తా చాటాడు.



దీప్తికి ఘన స్వాగతం

పారిస్ పారాలింపిక్స్ క్రీడల్లో కాంస్య పతకం గెలుచుకున్న తెలంగాణ అథ్లెట్ దీప్తి జివాంజి హైదరాబాద్‌కు చేరుకుంది. శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయంలో ఆమెకు క్రీడాకారులు, కోచ్‌లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) అధికారులు ఘనస్వాగతం పలికారు. పారాలింపిక్స్ 400 మీ. (టి20) పరుగులో దీప్తి కాంస్యం సాధించింది. విమానాశ్రయంలో ఆమె వెంట అథ్లెటిక్స్ కోచ్ నాగపురి రమేశ్, భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, 'శాట్స్' చైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు ఉన్నారు.

ఫైనల్లో జెస్సికా, సబలెంకా

- సెమీస్‌లో ఓడిన ముచొవా, నవారో
- యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

న్యూయార్క్: అమెరికా టెన్నిస్ స్టార్ జెస్సికా పెగులా తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో టైటిల్ పోరుకు అర్హత సంపాదించింది. గ్రాండ్‌స్లామ్ కెరీర్‌లో తొలిసారి సెమీస్ చేరిన ఆమె తన ప్రదర్శనను మరింత మెరుగుపర్చుకుంటూ ఈ సారి సొంతగడ్డపై యూఎస్ ఓపెన్‌లో ఫైనల్ చేరింది. భారత కాలమాన ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ఆరో సీడ్ జెస్సికా 1–6, 6–4, 6–2తో కరోలినా ముచొవా (చెక్ రిపబ్లిక్)పై గెలిచింది. అయితే మరో అమెరికన్ ఎమ్మా నవారో ఆట సెమీస్‌తోనే ముగిసింది. రష్యన్ స్టార్, గత యూఎస్ ఓపెన్ రన్నరప్ అరినా సబలెంక 6–3, 7–6 (7/2)తో 13వ సీడ్ ఎమ్మా నవారోను వరుస సెట్లలో ఇంటిదారి పట్టించింది. నేడు జరిగే ఫైనల్లో పెగులా తన తొలి గ్రాండ్‌స్లామ్ కోసం, సబలెంక తన మూడో గ్రాండ్‌స్లామ్ కోసం తలపడతారు. సబలెంకా 2023, 2024లలో వరుసగా ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గింది.

తొలి సెట్ కోల్పోయినా...

క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ ఇగా స్వియాటెక్‌ను ఓడించిన జెస్సికాకు సెమీస్ పోరు అంత సులువుగా సాగలేదు. మ్యాచ్ ఆరంభంలో ఫ్రెంచ్ ఓపెన్ 2023 రన్నరప్, చెక్ రిపబ్లిక్ ప్లేయర్ ముచొవా చెలరేగి ఆడింది. తొలి 12 విన్నర్లలో పది విన్నర్లను ఆమె కొట్టింది. తొలి సెట్‌లో పెగులా అదేపనిగా చేసిన తప్పిదాలు, పేలవమైన సర్వీస్‌తో వెనుకబడింది. ఇదే అదనుగా పట్టు బిగించిన ముచొవా 28 నిమిషాల్లోనే తొలి సెట్‌ను వశం చేసుకుంది. రెండో సెట్‌లోనూ తొలి 9 గేముల్లో ఎనిమిదింట గెలిచి ఒక దశలో 3–0తో ఆధిక్యంలో నిలిచింది. కానీ ఇక్కడి నుంచి సీన్ మారిపోయింది. జెస్సికా జోరు మొదలైంది. ఫోర్‌హ్యాండ్ షాట్లతో ఆటలో వేగం పెంచింది. మూడు బ్రేక్ పాయింట్లతో రెండో సెట్‌ను గెలిచి మ్యాచ్‌లో నిలిచింది. మూడో సెట్లో చెక్ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వకుండా జెస్సికా మెరుపు షాట్లతో విరుచుకుపడింది.

సబలెంక జోరు

మరో సెమీఫైనల్లో రష్యన్ స్టార్ సబలెంక జోరుకు ఎమ్మా నవారో ఎదురు నిలువలేకపోయింది. ప్రత్యేకించి యూఎస్ ఓపెన్‌లో తొలిరౌండే దాటని అమెరికన్ ప్లేయర్ ఎమ్మా నిరుటి రన్నరప్ సబలెంక ధాటికి తొలిసెట్‌లో చతికిలబడింది. తొలిసెట్‌ను 6–3తో గెలుచుకున్న రెండో సీడ్ సబలెంకకు రెండో సెట్‌లో కాస్తా పోటీ ఇవ్వడంతో ఈ సెట్ టైబ్రేక్‌కు దారితీసింది. అయితే టై బ్రేక్‌లో అనుభవజ్ఞురాలైన రష్యన్ అలవోకగా పాయింట్లు సాధించడంతో కేవలం గంటన్నరలోనే మ్యాచ్ ముగిసింది. సబలెంక 8 ఏస్‌లతో చెలరేగింది. 34 విన్నర్లు కొట్టింది. ఒకే ఒక ఏస్ సంధించిన నవారో 13 విన్నర్లే కొట్టగలిగింది.



సబలెంక



జెస్సికా